## కప్పులు పదివేలు వేరు సుమతీ...!

ఎప్పుడు వెరువు నిండితే, అప్పుడు కప్పులు పదివేలు వచ్చి చేరునని సుమతీ శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. ఎండిన చెరువు నుంచి కదా నిండిన చెరువుకు కప్పులు వచ్చేది?

జిల్లా తెలుగు దేశం రాజకీయాలలో ఇప్పుడు రమేష్‌రెడ్డి ఎండిన చెరువు, చంద్రమోహన్ రెడ్డి నిండిన చెరువు. అక్కడి కప్పులన్నీ ఇక్కడికి టకటక మంటూ దూకేశాయి. గోడమీద కప్పలైనా ఈ ప్రక్క నుంచి ఆ ప్రక్కకు దూకడానికి ఒక్క క్షణం తటపటా యిస్తాయేమో కాని - ఈ రాజకీయ మండూకాలు అంత టైమ్ కూడా వేస్ట్ చేయలేదు. చంద్రమోహన్ రెడ్డి వచ్చిన రైలు నెల్లూరు స్టేషన్‌లో ఆగకముందే - వెన్న వంతెన దగ్గరే పట్టాల వెంబడి పరుగెత్తి, ఎగబ్రాకి ఎక్కి, పెట్టెలోకి దూరి 'ప్రజెంట్ సార్' అని కోరస్‌గా పలికేశారు. ఆలస్యమైతే వెనక నుంచి ఎవరైనా చొక్కా పట్టి లాగేస్తారేమోనన్నంత ఆత్రంగా ముందుకు దూకేశారు.

జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వై.వి. రామిరెడ్డి - ఇక్కడా "లెఫ్ట్ హ్యాండ్" పనికి కుదిరి పోయాడు. చంద్రమోహన్‌రెడ్డి మెడలో పూలమాల వేసేది, తీసేది అతనే ఇప్పుడు. రెండేళ్ళ నుంచి, రమేష్‌రెడ్డి దగ్గర ఈ డ్యూటీ బాగా చేసిన ఎక్స్‌పీరియన్స్‌డ్ హ్యాండ్ కదా - తడబాటేమీ కనపడడం లేదు. కాని - నిన్నటి వరకూ ఆ ఇంట్లో కొలువు దీరి నేడీ ఇంట్లో నౌకరికి కుదురు కుంటే - మానేవారికి ఎబ్బెట్టు సంగతి వదిలేయండి - చాకిరీ చేయించుకునే వారికి సంశయం కలుగుతుందేమో నన్న, శంక కూడా లేకపోవడం నేటి రాజకీయ నైజం. ఆ ఇంట్లో కాటేసి [illegible] పాములు ఈ ఇంట్లో [illegible] తాగి [illegible]

[illegible] మంత్రిగా [illegible] రామిరెడ్డిదే. నెల్లూ[illegible] టౌన్‌లోని పోలీస్ [illegible] ఆయనకు పిలుపామ ప్రాసిచ్చేస వుండినాడు రమేష్‌రెడ్డి, పేకాట క్లబ్బుల నుంచి - స్మగుల్ [illegible] వరకు తమ స్వంతమే! [illegible] మరిగిన కోడి కదా - [illegible] దొరికే ఇల్లు వెతుక్కున్నది - అంతే.

రమేష్‌రెడ్డికి రైట్ హ్యాండ్‌గా వుండిన బావ మరిది అనుచరిడి - మరి అప్పుడే

తరువ 15 పేజీలో


## కొత్త సంవత్సరం మీ జీవితాలలో కోటి దివ్వెల కాంతులు నింపాలి!

కంచి సొసైటీ వారి గొప్ప బంపర్ ఆఫర్
డిస్కౌంట్ రేట్ల కంటే కూడా తక్కువ ధరలు

ఈ సంక్రాంతి సంబరాలలో అదే మీకు
చందన వారి కానుక

## చందనలో సంక్రాంతి సంబరాలు

కేవలం చీరలే కాదు –
అద్భుతమైన చుడీదార్లు
మీ వారి ఠీవి పెంచే షర్టింగులు
మన్నికైన సూటింగులు
మీ పిల్లలకు ఇంపైన వస్త్రాలు
మీ ఇంటిల్లపాదికీ ఆనందాలు

అందువల్లే

**చందన**

వస్త్ర ప్రియుల మందిరం



మనసు దోచే డిజైన్లు
మురిపించే రంగులు
మైమరపించే రకాలు
సరసమైన ధరలు
ఎంపికకు
ఎన్నెన్నో శ్రేణులు

అందువల్లే

**చందన**

వస్త్ర ప్రేమికుల స్వర్గం

కంచి సొసైటీ పట్టు చీరలు; గిరిజ, అపూర్వ, ఐశ్వర్య, ములాయ్ శిల్క్, కోరా, బైకోరా,
కళాంజలి, గద్వాల్, వెంకటగిరి, ఆరణి, ధర్మవరం పట్టు మరియు ఫ్యాన్సీ చీరలు;
పంజాబీ సూట్స్, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్స్ వగైరా వగైరా వస్త్రాలు.

హోల్‌సేల్ ధరకే రీటైల్ అమ్మకం –
చందనలో తప్ప మరెక్కడా అసాధ్యం!

ఈ కూపన్ కత్తి[illegible] నెల 30 తేది లోపల ఇవ్వండి;
డ్రాలో గెలుపొంది, వెయ్యి రూపాయల విలువైన చీర
బహుమతిగా పొందండి!

వస్త్ర ప్రేమికుల స్వర్గం
**చందన** ®
శారీ మందిర
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
పినాకిని సూపర్ మార్కెట్ - జి.ని. రోడ్
నెల్లూరు

# దివాలా ప్రభుత్వాన్ని నమ్మి బాండ్లెవరు కొంటారు?

రాష్ట్రంలో పెండింగ్‌లో, ప్రతిపాదన దశలో వున్న నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి ఇరిగేషన్ బాండ్లు విడుదల చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. నాలుగైదు తడవలుగా బాండ్లు విడుదల చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. తొలి విడతగా 250 కోట్ల విలువకు జారీ చేస్తున్నారు. ఐదిబిది బాండ్ల విలువే వుంటాయవి. ఇరవై ఐదేళ్ళ తర్వాత నలభైరెట్లు అధికంగా ఇవ్వడం ఈ బాండ్ల లక్ష్యం. అంటే ఇప్పుడు ఐదు వేలు కడితే - పాతికేళ్ల తర్వాత రెండు లక్షలిస్తారన్న మాట.

ఈ బాండ్ల విడుదలకు ఒక కార్పొరేషన్ స్థాపిస్తున్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, వంటి ప్రాజెక్టులు దీనికి బదలాయిస్తారు. ఈ ఆస్తుల విలువ ఇంచుమించు 4500 కోట్ల రూపాయలని అంచనా.

రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన భూమి 3కోట్ల ఎకరాలు. ఇందులో సాగులో వున్న భూమి కేవలం కోటి 20 లక్షల ఎకరాలు మాత్రమే. కృష్ణ, గోదావరి నదుల ఆధారంగా కొత్త ప్రాజెక్టులు నిర్మిస్తే కనీసం 70లక్షల ఎకరాలు అదనంగా సాగుకు నోచుకొంటాయి.

పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులలో తెలుగు గంగ, గాలేరు నగరి, శ్రీరాం సాగర్, హంద్రీ నీవా ప్రధాన మైనవి. వీటికి కనీసం పదెనిమిది వేల కోట్ల నిధులు కావాలి. కేవలం బడ్జెట్ మద్దతుతో ప్రాజెక్టుల నిర్మాణం జరగదు. అందుకే బాండ్ల ప్రయత్నం.

అయితే బాండ్లు విడుదల చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగుండాలి. దుర దృష్టవశాత్తు రాష్ట్ర ఖజానా దివాలా స్థితిలో వుంది. ఉద్యోగస్తులకు జీతాలివ్వడానికి తంటాలు పడే

**డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్**

పరిస్థితులలో వున్న ప్రభుత్వాన్ని నమ్మి బాండ్లకు డబ్బు ఎవరు కడతారు? ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరచకుండా బాండ్లు విడుదల చేయడం దుస్సాహసం. మద్యపాన నిషేధం రద్దు చేసి, సబ్సిడి బియ్యం పథకాన్ని మార్పుచేస్తే తప్ప ఆర్థిక స్థితి మెరుగు పడదు. ఇవి రెండూ చేస్తే రెండు వేల ఐదు వందల కోట్లకు పైగా ఆదాయం చేకూరుతుంది. నష్టాల్లో వున్న స్పిన్నింగ్ మిల్లులు, చక్కెర ఫ్యాక్టరీలు, ఆల్విన్ వంటి కర్మాగారాలు అమ్మి - ఆర్థిక బరువు తగ్గించుకోవాలి.

బాండ్లపై ఇచ్చే వడ్డీని కూడా ఐదిబిల కంటే ఒక శాతం అదనంగా పెడితే - ఇన్వెస్టర్లు ఆకర్షింప బడతారు. కనీసం 17శాతమైనా వుండాలది.

---

**తారాబలం**

మూడవ పేజీ తరువాయి

---

రుజువైంది కూడా! ఆ కారణం బయటకు చెప్పకుండా - ఇతర సాకులు వెతికి ఇద్దరినీ పూడ బెరికారు.

చంద్ర బాబుకు కావలసింది ఎన్నికలొస్తే తమ్మిని బమ్మిని చేసి అయినా సరే పార్టీని గెలిపించ గల్గివారు; ఆ కోణం నుంచి చంద్ర మోహన రెడ్డిలో సమర్థతను వెతికినట్లున్నాడు చంద్రబాబు. అది తప్ప వేరే ప్రత్యేక కారణం ఏదీ వున్నట్లు లేదు;

పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ చూపించిన విజయ రామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడులను వదిలేసి; సర్వేపల్లిలో మైనస్‌లో పడిన తనను సమర్థుడిగా భావింప జేయడం చిన్న మేధస్సు కాదు. అధికారంలో లేనివాడు పార్టీని నడిపించిన కృషి, సారా ఉద్యమ కష్టం కలిసి వచ్చాయా యనకు.

మాకు తెలిస్తే చెబుతారు - చంద్రమోహన రెడ్డికి అప్పపడ్డని రమేష్ రెడ్డి, దుర్గాప్రసాద్‌లు ముఖ్య మంత్రికి విన్నవించారు; తెలుగు దేశం జిల్లా అధ్యక్షుడు వేనాటి మునిరెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మన్ డాక్టర్ నాగభూషణమ్మ చాలా గట్టిగా ప్రయత్నించారు అడ్డం కొట్టడానికి;

"ఎందరో చెప్పారు. నీకివ్వ వద్దని; అయినా ఇస్తున్నాను; జాగ్రత్తగా మసలుకో" అని హెచ్చరించారట సిఎం. ఆ జాగ్రత్త అనుక్షణం పాటిస్తే రాజకీయ భవిష్యత్ బ్రహ్మాండంగా వుంటుంది. తండ్రి స్వర్గీయ సోమిరెడ్డి రాజగోపాల రెడ్డి పట్టుదల, మేనమామ స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి రాజకీయ చతురత కలగలిసిన వ్యక్తిత్వం చంద్రమోహన రెడ్డిది. పోరాట స్వభావం కల్గినవాడు. ఎమ్మెల్యేలను, పార్టీ కార్యకర్తలను కలుపుక పోయి కష్టపడి పనిచేస్తే పదవులున్నా, లేకున్నా శాశ్వత రాజకీయ జీవితం సిద్ధిస్తుంది.

నెల్లూరు జిల్లా ఎందరో మంత్రులను చూసింది; వారిలో కొందరే గుర్తుండి పోయారు; తక్కిన వారి చిరునామాలు కూడా తెలియవు; ఆ గుర్తుండే అదృష్టం వారికి జరిగిన సన్మానాల ఆధారంగా కాదు - వారు చేసిన మంచి పనుల ఫలితం. అది గుర్తు పెట్టుకుంటేనే భవిష్యత్తు.

* * *

డాక్టర్ పరసా రత్నం రాజకీయాలకు కొత్త. పెట్టి, చదువు, తెలివి, లౌక్యం పుష్కలంగా వున్నాయి. మంత్రిత్వం వూహించని వరం ఆయనకు. ఆశ వుండిందేమో కాని - ఆరాట పడలేదు; ఆలోచనలూ చేయలేదు. దారిన నడిచి పోతుంటే ఏనుగు వరమాల మెడలో వేసి, రాజకుమారిని కట్టబెట్టినట్లు జరిగి పోయింది ప్రమాణ స్వీకారం.


**Self Employment Scheme**
From
**NEWTON COMPUTER CIRCLE**
Chakali Street, Near VR College, Nellore - 1
One Year Computer Course & TV VCP Technology | Rs.3,000/- Only

స్వాగతం – సుస్వాగతం
**BEST GROUP AGRO PRODUCTS PVT. LTD.**
మా ప్రత్యేకతలు
* కేవలం రూ.2,000లు పెట్టుబడి పెట్టండి
* మీ పెట్టుబడికి 27 రెట్లకు పైగా ఆదాయాన్ని పొందండి
* మీ డబ్బుకు బ్యాంకు ద్వారా పూర్తి భద్రత
* ప్రతి యూనిట్‌దారునకు 25 వేల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు.
మా ఫామ్ నేషనల్ హైవే నందు మనుబోలు సమీపంలో వున్న కొండూరువారి సత్రం వద్ద డెవలప్‌మెంటుకు సంసిద్ధమవుతున్నది.
ప్రముఖ యువపారిశ్రామిక వేత్త దొడ్ల సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రారంభించబడిన సంస్థ
వివరాలకు సంప్రదించండి
Board of Directors
**Best Group Agro Products Pvt. Ltd.**
Saraswathi Nagar, Dargamitta, Nellore, Ph: 24256

నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

**మోహిని స్టోర్స్**
(AIR CONDITIONED)
ట్రంకురోడ్ ❋ నెల్లూరు - 1


## ఆరోగ్యమే మహాభాగ్యం

**పాముకాటు**

పాముల్లో 148 జాతులు 24 ఉపజాతులూ వున్నాయి. అందులో విష సర్పాలు 10 రకాలు మాత్రమే. కాటు వేసిన చోట రెండు కోరల గుర్తు పడితేనే అది విష సర్పం కింద లెక్క. నాగుపాము, కట్లపాము వంటివి విషసర్పాలు. పాముకాటు వేసినచోట, పైభాగంలో తాడుతో గట్టిగా కట్టాలి. అనుభవజ్ఞులైతే కొత్త బ్లేడుతో ఆ భాగాన్ని కోసి, నోటితో రక్తాన్ని పలుసార్లు పీల్చి ఉమ్మి వేయాలి.

రెండు జిల్లేడాకుల రసం రోగికి ఇచ్చి, తర్వాత డాక్టరు దగ్గరకు తీసుక వెళ్లడం మంచిది.

**నపుంసకత్వం**

నిజమైన నపుంసకత్వం ఉన్న వాళ్లకి ఆయుర్వేదం మాత్రమే నూటికి నూరు పాళ్ళు ఫలితాన్ని కలుగ జేస్తుంది.

పెన్నేరు గడ్డను కాల్చి చూర్ణం చేసి, జాజికాయ ద్రవాన్ని కలిపి నాలుగొత్తుల మాత్రల్ని తేనెతో రంగరించి, అతి మధురం సమభాగం కలిపి ఉదయ సాయంత్రాలు తీసుకొంటే పుంసత్వం లభిస్తుంది. అయితే ఈ ఔషధ సేవనం అనుభవజ్ఞులైన వైద్యుడి పర్యవేక్షణలో జరగాలి.

**వృషణాల వాపు**

ఇది తరచూ మగవారిలో కనిపిస్తున్న లక్షణం. క్రీడాకారులకు ఈ సమస్య ఎక్కువ. వీరు పచ్చి కొబ్బరి తురుము కొని, ఇప్పపువ్వు 10 తులాలు కలిపి, కొంత కషాయంలో ఉడికించి, చక్కెర కలిపి తీసుకొంటే మంచి ఫలితం వుంటుంది.

**మూత్ర రోగాలు**

నల్ల గింజల్ని నానబెట్టి వెల్లుల్లి కషాయంలో కలిపి తీసుకుంటే వ్యాధి నిమ్మళిస్తుంది.

గుంట గలగర ఆకును ఉడక బెట్టి ఆ కషాయాన్ని ఉదయం పాదిలో తీసుకోవాలి.

ముద్ద కాకర, వెల్లుల్లి సమంగా కలిపి పటిక బెల్లం కలిపి తీసుకోవాలి.

## విసుగెత్తే కథ, చిరెక్కిత్తించే కథనం

# నల్లపూసలు

తానే కథ వ్రాసి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టిన 'నల్లపూసలు' చిత్రాన్ని నూతన దర్శకుడు బాబ్జీ సమర్థవంతంగా తీయలేక పోయాడు. కాళ్ల పారాణి ఆరక ముందే భర్తను కోల్పోయిన విధివంచిత, సమాజంలోని కొందరు కీచకుల వల్ల పడిన బాధలను భరించలేక తీసుకొన్న నిర్ణయంతో; ఆడవాళ్లలో ఆత్మ విశ్వాసాన్ని నింపాలనుకొన్నాడు. కాని సన్నివేశానికి, సన్నివేశానికి మధ్య పొంతన కుదరక చిత్రం అతుకుల బొంతయ్యింది. ఈ ఆదర్శ చిత్రంలో హంగు కోసం అనవసరంగా ఒక ప్రేమకథ జత చేశారు. ఈ ప్రేమకథలోని హీరోయిన్ కూడా విధివంచితే. కాని ఆమె సమాజంలో ధైర్యంగా బ్రతకడం కోసమని అంగాంగ ప్రదర్శన చేస్తూ వీధులమ్మట తిరుగుతుంటుంది. మిడ్డీ ధరించి తిరిగే ఈ హీరోయిన్ పైట పొగొట్టుకొని, కుర్రాళ్లను పట్టుకోమని రెచ్చగొడుతుంది. మిడ్డీలు వేసుకొనే వారు పైటలు కూడా కప్పుకుంటారా? మెయిన్ హీరోయిన్ కుటుంబాన్ని ఆమె తల్లి పిండి దంచి, పెళ్లి వంటలు చేసి పోషిస్తుంది. కాని నిరంతరం పట్టుచీరలు ధరిస్తుంది. ఇల్లు బ్రహ్మాండమైన అలంకరణ

**చిత్రసమీక్ష**

✵✵

**అల్లూరు రహీం**

వస్తువులతో నిండి వుంటుంది కాని ఆ ఇంట్లోనివారు కష్టాలతో కటకటలాడిపోతుంటారు. ఐరన్‌లెగ్ శాస్త్రి ధరించిన ప్యాంట్ ఒకచోట చిరిగిపోయి, మరోచోట జిప్పు ఊడిపోయి కనబడుతుంది. ఇటువంటి పొరపాట్లు, అశ్రద్ధ డైరక్టర్, ఎడిటర్‌ల ప్రతిభను ఎత్తి చూపుతాయి. నిదానంగా విసుగెత్తేలా నడుస్తున్న కథ చివరన నాటకీయ ధోరణితో ముగియడంతో ప్రేక్షకులు ఉసూరుమంటూ బయటకు వచ్చేస్తారు.

కాని మాటల రచయిత ఎల్‌బి శ్రీరాం మాటలు ఆలోచింప జేస్తాయి. పెళ్లంటే కిరోసిన్ డబ్బా, అగ్గిపెట్టె కాదు. కొన్ని గుండె మంటలు, కళ్లల్లో నీళ్లన్నీ పోసినా ఆరవు. స్వాతంత్ర్యం వచ్చాక మహిళలు ఏం సాధించారు. అగ్ని పరీక్షలు, అవమానాలు, ప్రభుత్వ అసమర్థత తప్ప ఏముంది? భర్త చనిపోతే భార్య విధవగా బ్రతకాలి; భార్య చనిపోతే భర్తకు 10 రోజుల్లో మైల పోతుందా? వంటి డైలాగులు ఆలోచింప జేస్తాయి. 'దండగా మారక ముందే నల్లపూసలు రాలిపోయె' వంటి సాహిత్య సుమాలు


నేటి కలింగ సింహం చిత్రంలో డిస్కో శాంతి

విరిసిన పాటను చిత్రీకరణ నీరస పరచింది.

కథలోనికి వెళ్తే సీత (డబ్బింగ్ జానకి) పిండి చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. భర్త (ఎవిఎస్), కుమారులు బాలు (అలీ), పాండు (శాస్త్రి) జులాయిలుగా తిరుగుతుంటారు. రేవతి (ఇంద్రజ) తల్లికి చేదోడు, వాదోడుగా ఉంటుంది. ఏడువేల రూపాయలు కట్నం తగ్గిందని రేవతిని

తరువ 12 పేజీలో

గెల్చుకోండి బంగారం...
ఎసిఎన్ గోల్డ్‌కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్సు నెం.53, నెల్లూరు-1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్‌బాక్సులలో వేయండి.

బహుమతి:-
10 గ్రాముల బంగారు గొలుసు
నెల నెలా, ప్రతినెలా ఈ పసిడి బహుమతి వుంటుంది.

DROP THIS COUPON IN ACN GOLD BOX
Operator Name MONTH
YEAR
NAME:
ADDRESS:
Phone:
AMOUNT Rs.
OPERATOR RECEIPT NO.
Signature

ఈ క్రింది ప్రదేశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎసిఎన్ గోల్డ్‌బాక్సులలో పై కూపన్ వేయవచ్చు.
* ఎసిఎన్ ఆఫీసు, మూన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్సు, రమాకాంత్ లాడ్జి వెనుక, నెల్లూరు.
* న్యూక్లాసిక్ ఫుట్‌వేర్, విజయమహల్ సెంటర్, నెల్లూరు
* వెంకటరమణ ఎలక్ట్రికల్స్, విజయమహల్ సెంటర్, నెల్లూరు
* సాయిరాజ్ ఆటో జిరాక్స్ & పబ్లిక్ టెలిఫోన్, కాపువీధి, నెల్లూరు
* రాజశ్రీ పబ్లిక్ టెలిఫోన్, కొంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు
ఈ కూపను నెల్లూరు, కోవూరు పట్టణములలోని కేబుల్ కనెక్షన్లు వున్న వారికి మాత్రమే 30.1.97 లోగా ఏసిఎన్ గోల్డ్ బాక్సులో వేయవలెను.

A Golden Finale to the Gorgeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు,
ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు,
కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు,
నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు
వంటి విభిన్న ఆభరణాల తయారీలో
స్త్రీల మనసులు చూరగొన్న ప్రఖ్యాత షోరూం




Shankarlal Jain Manilal Jain Narendra Jain

జైన్ సిల్వర్ ప్యాలెస్
(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)
మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు
Ph: 31372, Fax: 31572

గోల్డ్ కూపన్ గెల్చుకొన్న చందాదారుడి నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుంటుంది.

### తాజ్‌మహల్ కొలతలు

ప్రపంచంలోని అందమైన భవంతులలో అగ్రస్థానం పొందే తాజ్‌మహల్ వెడల్పు - 333 చదరపు గజాలు; పొడుగు 635 చదరపు గజాలు. దీర్ఘ చతురస్రంగా వుండే ఈ సుందర భవనం - దాని ముందుండే సరస్సులో స్పష్టంగా, పూర్తిగా కన్పించేటట్లు నిర్మించారు. పౌర్ణమి రాత్రి ఆ దృశ్యం అత్యంత మనోహరంగా వుంటుంది. దీన్ని నిర్మించడానికి షాజహాన్‌కు ఇరవై రెండేళ్లు (1631 నుంచి 1653 వరకు) పట్టింది.

14 పేజీ తరువు

17. పత్రికే ఏ ప్రశ్న స్వీకాసం వుంటుంది?

18. మా అమ్మకున్న ఒకే ఒక్క తమ్ముడి బావ మరిది నాకు దగ్గర బంధువు; ఎవరాయన?

19. ఒకే గొడుగు క్రింద ముగ్గురు ఆడపిల్లలు నిలబడినా - ఒక్కరు కూడా తడవ లేదు. ఎందువల్ల?

20. ఇద్దరు అమ్మలు, ఇద్దరు కుమార్తెలు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడడానికి వెళ్లారు; అక్కడ మూడు సీట్లే వున్నాయి; అయినా వారందరూ కూర్చున్నారు. ఎట్లా సాధ్యమైంది?

(సమాధానాలు ఇదే పత్రికలో ఎక్కడో వున్నాయి; వెతకండి)

### తలా కొంచెం

'బ్రాందీ, విస్కీ, రమ్, జిన్, స్కాచ్ వున్నాయి. యేం తెమ్మంటారు సార్...?' అడిగాడు బెంగుళూరు బార్లో బేరర్ వినాయక రావ్.

'రకానికి కొంచెం తేవయ్యా... వాటి ముఖం చూసి పోతాను' ఆత్రంగా అన్నాడు ఆంధ్ర కస్టమర్ రామేశ్వర్రావ్.

### కొద్దిగా ముందు!

'నువ్ జైలుకి రావటానికి కారణం' సెల్‌లోని ఒక ఖైదీ యింకో ఖైదీని ప్రశ్నించాడు.

'పండుగ సరకులు ముందుగా తెచ్చాను! అందుకే ...' అన్నాడు ఆ ఖైదీ.

'ఏంటీ.. కేవలం పండుగ సరకులు ముందుగా తెచ్చినందుకే జైలుశిక్షా....?' ఆశ్చర్యంగా అన్నాడు మొదటి ఖైదీ.

'అదే.. అంగడి తీయక ముందే తెచ్చాను..' అసలు విషయం చల్లగా చెప్పాడు ఆ ఖైదీ.

- పెరుగు రామకృష్ణ

1997 నూతన సంవత్సర శుభాకాంక్షలతో

మురళీకృష్ణ నేతి మిఠాయిలతో
నూతన సంవత్సరంలో తియ్యని ఆనందాన్ని పంచుకోండి !

మురళీకృష్ణ 70
గ్రూప్ ఆఫ్ హోటల్స్
మద్రాస్ బస్టాండ్ సెంటర్ - నెల్లూరు.

నూతన సంవత్సర కానుకగా 24-12-96 నుండి 4-1-97 వరకు
బఫే డిన్నర్ కలదు
హోటల్ మురళీకృష్ణ లాడ్జిలో
లీలామహల్ ప్రక్కన, నెల్లూరు.
Sivaram

## మంచంవున్నంత వరకే కాళ్లు చాపిన రత్నం

సాంకేతిక విద్యామంత్రి డాక్టర్ వరుపారత్నం - ఎంతైనా బహు లౌక్యుడు. వెన్ను పూసలో కత్తి పెట్టి కోసినంత స్మూత్‌గా మాట్లాడ గల్గిన నేర్పరి. పెద్ద మంత్రి ప్రక్కన కూర్చుని కూడా - ఆ ప్రభావం తన మీద పడనివ్వకుండా, వినయం నటిస్తూ మాట్లాడి వెళ్లిపోయారు - తొలి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో!

తమరి శాఖాపాలేమిటో సెలవివ్వండి స్వామీ - చెవిలో పువ్వులు పెట్టుకొని వింటాం అని విలేఖరులు గుచ్చి గుచ్చి అడిగితే - రాజకీయాలలో రెండేళ్ళ పనికూనను, నా శాఖ గురించే నాకింత వరకు తెలియలేదు - అది తెలుసుకొని వచ్చి మళ్లీ చెప్తానని తెలివిగా తప్పుకున్నారు.

మంచం వున్నంత వరకే కాళ్లు చాపుకోవాలనే పెద్దలమాట బాగా వంటబట్టి నట్లుందాయనకు; మంచిదే!

అక్కడే ఆగిపోయి వుంటే బాగుండేది; కాని పురెలో మళ్లీ ఏ పురుగు తొల్చిందోకాని - లేచివెళ్లబోయే ముందు - సాంకేతిక విద్యకు సొగసులు దిద్దుతూ, పరీక్షల పద్ధతి మార్చి పారేస్తానని ప్రకటించారు.

2 పేజీ కొరవ

ఇల్లు మారిస్తే "యాటూ బ్రూటస్" అన్పించు కోవలసి వస్తుందనేమో - తను పోకుండా, తన కుటుంబం యావత్తునూ కొత్త మంత్రి కొలువుకు తరలించారు. సంపాదించిన డబ్బు పెట్టెలు వేరే ఇంటికి తరలించేంత సమయమైనా బోర్డు తిప్పే కార్యక్రమం వాయిదావేయాలను కున్న ఆయన విశాల హృదయానికి రమేష్‌రెడ్డి జోహార్లర్పించాలి. ఇప్పట్లో అంత ఓర్పు కలిగిన వారు ఎక్కడున్నారు చెప్పండి?

లెఫ్ట్, రైట్ హ్యాండ్‌లు పెట్టె బేడా సర్దుకుంటే - ఫ్రంటు, బ్యాకు, అప్ అండ్ డౌన్ క్యాండిడేట్లు ఆగుతారా? అరిగెల కోదండరామయ్య, సంక్రాంతి కళ్యాణ్, దువ్వూరు వర, ధర్మవరం సుబ్బారావు వగైరా చిల్లరమల్లర సరుకంతా - బాలాజీ నగర్ నుంచి అల్లీపురంకు పరుగో... పరుగు!

సునీల్, భూతల్, ...తల్, స్నేహితుల ...నామాలు తెలియని ...తలో, చీకటిలో, గదిలో, ...కటి గదిలో ఒక్కడై, వంటరైన ...వ బొట్టిని మున్నైనా వెళ్లి ...మళ్లించి వచ్చామా?

